క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి విరాళం

నల్లగొండ రూరల్ : నల్లగొండ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నిర్మించనున్న గంగదేవమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి లక్షా 116 రూపాయల విరాళాన్ని ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజుయాదవ్ గురువారం గ్రామస్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నక్క సైదులు, మాజీ ఎంపీటీసీ యాదయ్య, వెంకన్న, వినయ్, కేశవులు, స్వామి, శంకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

నకిరేకల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని సీపీఎం జిల్లా నాయకురాలు కందాల ప్రమీల కోరారు. మండలంలో పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆమె సందర్శించి మాట్లాడారు. ఆమె వెంట రైతు సంఘం మండల కార్యదర్శి మర్రి వెంకటయ్య, స్వరూప, వెంకటేశ్వర్లు, ప్రవీణ తదితరులు ఉన్నారు.

మునుగోడు : ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు అమ్ముకున్న ధాన్యానికి డబ్బులు వెంటనే జమ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండా శ్రీశైలం కోరారు. గురువారం మండలంలోని గూడపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట సీపీఎం మండల కార్యదర్శి మిర్యాల భరత్‌కుమార్, మండల కమిటీ సభ్యుడు పగడాల కాంతయ్య, సాగర్ల మల్లేష్, వేముల లింగస్వామి, నారి మల్లేష్ పాల్గొన్నారు.

ఆస్పత్రి పరిశీలన

నకిరేకల్ : పేద ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్న ప్రభుత్వ ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్‌ను దహనం చేయడం ఎంతవరకు సమంజసమని కాంగ్రెస్ పార్టీ నాయకుడు దైద రవీందర్ ప్రశ్నించారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి దహనం అయిన ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ థియేటర్‌ను వెంటనే పునరుద్ధరించి వైద్య సేవలు అందించాలని కోరారు. ఆయన వెంట కౌన్సిలర్ గాజుల సుకన్య, గార్లపాటి రవీందర్‌రెడ్డి, కంపాసాటి శ్రీనివాస్, యూసఫ్, ధనమ్మ ఉన్నారు.

జీపీ బిల్డింగ్ పనుల..

కనగల్ : మండల పరిధిలోని బుడుమర్లపల్లి గ్రామంలో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనం పనులను పీఆర్‌ఏఈ శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 10 నూతన గ్రామ పంచాయతీ భవనాలు మంజూరైనట్లు తెలిపారు. పర్వతగిరి, ఎం గౌరారం, బుడుమర్లపల్లి గ్రామాల్లో పనులు మొదలు పెట్టినట్లు వివరించారు. ఆయన వెంట సర్పంచ్ కారింగు పార్వతమ్మజానయ్యగౌడ్ పాల్గొన్నారు.

బొడ్రాయి వార్షికోత్సవ ప్రచార కరపత్రాలు విడుదల

చిట్యాల : మండలంలోని వట్టిమర్తి గ్రామంలో ఈ నెల 27నుంచి 30వ తేదీ వరకు జరగనున్న నాభిశిల(బొడ్రాయి), ముత్యాలమ్మ, మారమ్మ దేవతల పంచమ వార్షిక మహోత్సవాల ప్రచార కరపత్రాలను గురువారం ఆ గ్రామంలో సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి విడుదల చేశారు. 27న గణపతి పూజ, 28వ తేదీన స్వస్తి పున్యాహవాచకం, దీక్ష కంకణధారణ, అఖండ దీపారాధన, హోమం, 29న బొడ్రాయికి శత ఘటాభిషేకం, పూర్ణాహుతి, 30న ముత్యాలమ్మ, మారమ్మ దేవతలకు బోనాల సమర్పణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి, అర్చకులు అక్కెనపల్లి భీష్మాచారి, మేడబోయిన లింగయ్య పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసీ అందజేత

కేతేపల్లి : మండల కేంద్రానికి చెందిన చిన్న బత్తిని తెరోజమ్మ అనారోగ్యంతో చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరింది. ఆమె అత్యవసర వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.1.5 లక్షల ఎల్‌ఓసీ పత్రాన్ని గురువారం నకిరేకల్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కేతేపల్లి ఎంపీటీసీ ఎర్రబోయిన వెంకన్న, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, బయ్య అంజయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

నకిరేకల్ : అమావాస్య సందర్భంగా నకిరేకల్‌లో వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో గురువారం రేపాల దయాకర్– కవిత సహకారంతో 250 మందికి అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగాం కోఆర్డినేటర్ బ్రహ్మదేవర పద్మాకృష్ణమూర్తి, ప్రతినిధులు ఉప్పల వెంకటరమణ, రేపాల సతీష్, ఊర శ్రీనివాస్, బ్రహ్మదేవర రాంమోహన్, కందగట్ల శ్వేత, వాడకట్టు రాధిక, భవాని, గర్రె ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

టీబీ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన

రామగిరి(నల్లగొండ): నేషనల్ టీబీ ఎలిమినేషన్ ప్రోగ్రామ్‌లో భాగంగా గురువారం ఎన్జీ కళాశాల, సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ విద్యార్థులకు డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంపిక చేసుకున్న ప్రాంతాల్లో బేస్ లైన్ సర్వే ఏ విధంగా చేయాలో ట్రైనర్ బి.సురేష్ వివరించారు. జువాలజీ ఇన్‌చార్జ్ ఎస్.శ్రీనాథ్‌పటేల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డబ్ల్యూహెచ్‌ఓ కన్సల్టెంట్ డాక్టర్ స్టెల్లా అనా, జితేంద్ర కుమార్, జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, టీబీ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు తప్పని అవస్థలు

- రాత్రి 7 గంటలు దాటితే నకిరేకల్‌కు రాని ఆర్టీసీ బస్సులు
- బైపాస్ నుంచే రాకపోకలు
- నిరుపయోగంగా బస్టాండ్



నకిరేకల్ బస్టాండ్

నకిరేకల్ : నియోజకవర్గ కేంద్రమైన నకిరేకల్ పట్టణ ప్రజలతోపాటు శాలిగౌరారం మండల ప్రజలు రాత్రి సమయంలో ప్రయాణించాలంటే నిత్యం అవస్థలు పడుతున్నారు. నకిరేకల్ పట్టణంలో సుమారు 40వేలకు పైగా జనాభా ఉన్నారు. ఇక్కడి ప్రజలు నిత్యం హైదరాబాద్, ఖమ్మం, విజయవాడలకు రాకపోకలు సాగిస్తుంటారు. గతంలో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా నకిరేకల్ మీదుగా బైపాస్ మార్గం నిర్మించారు. నకిరేకల్ పట్టణంలో నాలుగు మాసాల నుంచి రూ.26 కోట్లతో రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండడంతో కొన్ని డిపోల బస్సులు నకిరేకల్ పట్టణంలోనికి రాకుండా బైపాస్ నుంచి వెళుతున్నాయి. దీంతో నకిరేకల్ నుంచి హైదరాబాద్, నల్లగొండ, ఖమ్మం, కోదాడ, విజయవాడకు వెళ్లాలన్నా, తిరిగి అక్కడి నుంచి రావాలన్న రాత్రి వేళల్లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

బైపాస్ నుంచి పట్టణంలోకి నడక..

రాత్రి 7 గంటల నుంచి తెల్లవారుజామున 5గంటల వరకు నకిరేకల్‌లోకి బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న బైపాస్ వద్ద దిగి నడుచుకుంటూ పట్టణంలోకి రావాల్సి వస్తోంది. ప్రత్యేకించి ఖమ్మం, మధిర, సత్తుపల్లి, భద్రాచలం, కొత్తగూడెం, కోదాడ, విజయవాడ, డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సులు రాత్రి వేళల్లో నకిరేకల్‌లోకి రావడం లేదు. కొంతకాలంగా హైదరాబాద్, విజయవాడ నుంచి వచ్చే బస్సులు కూడా రాత్రి వేళల్లో బైపాస్ నుంచి వెళ్లిపోతున్నాయి.

బస్టాండ్ ఉన్నా లేనట్టే..

నకిరేకల్ పట్టణంలో సాయి మందిరం సమీపంలో ఆర్టీసీ బస్టాండ్ ఉన్నప్పటికీ ఆర్టీసీ బస్సులు అందులోకి రాకపోవడంతో బస్టాండ్ నిరుపయోగంగా మారింది. రెండేళ్ల క్రితం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డీఎంఎఫ్, ఎస్‌డీఎఫ్ నుంచి రూ.50 లక్షలు నిధులు మంజూరు చేయించి బస్టాండ్ ఆవరణ మొత్తం సీసీరోడ్డు వేయించారు. టాయిలెట్స్, శిథిలావస్థలో ఉన్న గోడల రిపేరు, ఉన్న స్లాబ్‌ను తొలగించి మళ్లీ వేశారు. ఫ్లాట్ ఫారాలు నిర్మించారు. బస్టాండ్‌ను ఆధునీకరించినప్పటికీ బస్సులు మాత్రం బస్టాండ్‌లోకి రాకుండా మెయిన్ సెంటర్ నుంచి వెళ్లిపోతున్నాయి. ఆర్టీసీ బస్టాండ్‌లోకి అన్ని బస్సులు వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

స్టాప్ లేదు అంటున్నారు



నకిరేకల్ నుంచి నిరంతరం హైదరాబాద్ వెళ్తుంటాం. రాత్రి వేళల్లో హైదరాబాద్‌లో నకిరేకల్ మీదుగా వెళ్లే ఖమ్మం, విజయవాడ, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం, సూర్యాపేట డిపోల బస్సులను ఎక్కేందుకు వెళ్తే నకిరేకల్‌లో స్టాప్ లేదు అని ఆర్టీసీ సిబ్బంది చెబుతున్నారు. తప్పని పరిస్థితుల్లో బస్సు ఎక్కినట్లయితే నకిరేకల్ బైపాస్ వద్ద దిగి పట్టణంలోకి 3 కిలోమీటర్లు నడుచుకుంటూ వస్తున్నాం.

– ఎండీ ఫహీం, నకిరేకల్

సర్వసభ్య సమావేశం బహిష్కరణ


ప్ల కార్డులతో నిరసన తెలుపుతున్న సర్పంచ్‌లు

రామగిరి(నల్లగొండ) : తిప్పర్తిలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం జరిగిన సర్వసభ్య సమావేశాన్ని సర్పంచ్‌లు బహిష్కరించారు. సమావేశం ప్రారంభం కాగానే సర్పంచ్‌లు కిందదకూర్చుని ప్ల కార్డులను ప్రదర్శించారు. అనంతరం సభను బహిష్కరించి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్‌లు మాట్లాడుతూ ఆరు నెలలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రామ పంచాయతీలకు నిధులు రావడం లేదన్నారు. దీంతో గ్రామ పంచాయతీల నిర్వహణ భారంగా మారిందన్నారు. మహిళా సర్పంచ్‌లు మాట్లాడుతూ ఒంటి మీద ఉన్న నగలను బ్యాంకుల్లో తాకట్టు పెట్టి తెచ్చిన డబ్బుతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. నిధులు ఆగిపోవడం వల్ల బ్యాంకర్ల నుంచి ఒత్తిడి ఎక్కువైందన్నారు. గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులు వెంటనే విడుదల చేయాలని, లేకుంటే జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ముందుగా జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి మాట్లాడుతూ మండలంలో విద్యుత్ కోతలు ఎక్కువగా ఉన్నాయన్నారు. విద్యుత్ అధికారులు కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ మహేందర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ ముత్తినేని శ్యాంసుందర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రొట్టెల రమేష్, సర్పంచ్‌లు మోయిజ్, ఆదిలక్ష్మి, సతీష్, భాస్కర్‌రెడి, ఎంపీటీసీలు, మండల అధికారులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

చండూరు : మండలం అభివృద్ధి విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని చండూరు ఎంపీపీ పల్లె కళ్యాణి రవికుమార్ అన్నారు. గురువారం మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో అధికారికంగా చేపట్టే కార్యక్రమాలకు స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలన్నారు. వేసవి కాలంలో నీటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

గరం గరంగా సమావేశం

మండల సర్వసభ్య సమావేశం గరంగరంగా సాగింది. మిషన్ భగీరథ నీరు సరఫరా కావడం లేదని బంగారిగడ్డ, తిమ్మారెడ్డిగూడెం, బోడంగిపర్తి గ్రామాల సర్పంచులు పల్లె వెంకటయ్య, వెంకట్‌రెడ్డి, రాణిలు సభ దృష్టికి తీసుకొచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారుల పని తీరుపై సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు చదువు చెప్పడంలో ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తున్నారని బంగారిగడ్డ ఎంపీటీసీ పల్లె వెంకన్న అన్నారు. ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో తక్కువ మంది ఉపాధ్యాయులు, తక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో ఎక్కువ మంది ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. శేరిగూడెం, తిమ్మారెడ్డి గ్రామాల్లో మూసివేసిన ప్రభుత్వ పాఠశాలలను తెరిపించాలని ఆ గ్రామాల ప్రజాప్రతినిధులు కోరారు. గట్టుప్పలలో గాడి కుంట, ధర్మతండా కల్వర్టు పనులను వెంటనే చేపట్టాలని ఆ గ్రామ సర్పంచు ఇడెం రోజా కోరారు. కస్తాల గ్రామ కార్యదర్శి ప్రజాప్రతినిధులను అగౌరవంగా పిలుస్తోందని చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ఎంపీటీసీ వనజ సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ యాకూబ్‌నాయక్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ పల్లె కళ్యాణి

ఆర్థికసాయం అందజేత

మునుగోడు : మండల కేంద్రానికి చెందిన ఏర్పుల సురేష్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఈ మేరకు బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ మండల నాయకుడు పాల్వాయి జూనియర్ గోవర్ధన్ రెడ్డి గురువారం పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందచేశారు. ఆయన వెంట దుబ్బ రవి, పందుల రాజేష్, శ్రీను తదితరులు ఉన్నారు.

చిట్యాల : మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం (ఒకటో వార్డు)కు చెందిన నాగిళ్ళ కృష్ణ అనారోగ్యంతో మూడు రోజుల క్రితం మృతి చెందాడు. ఈ మేరకు బాధిత కుటుంబానికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సమకూర్చిన పది వేల రూపాయల నగదును గురువారం చిట్యాల మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల పరమేష్, మోహన్, సైదులు, మదన్‌కుమార్, కూరెళ్ళ యాదయ్య, తాడూరి చంద్రం, అశోక్, మదన్ పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు చేయూత


నగదు అందజేస్తున్న సహచర కానిస్టేబుళ్లు

నల్లగొండ క్రైం : ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగం 2018 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ గోలి నవీన్ కిడ్నీల సమస్యతో బాధపడుతు హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు సహచర కానిస్టేబుళ్లు గురువారం అతడి కుటుంబానికి రూ.65 వేల ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింహాచారి, స్పర్జన్ రాజు, ఆర్‌ఎస్ఐలు కళ్యాన్‌రాజ్, మమత, శ్రావని, చిన్నబాబు, హఫీజ్, యాదగిరి పాల్గొన్నారు.

సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు విరాళం


తండు సైదులుగౌడ్‌ను సన్మానిస్తున్న గౌడసంఘం ప్రతినిధులు

శాలిగౌరారం : మండలంలోని వల్లాల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు చంద్రం ఫౌండేషన్ చైర్మన్, తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ తండు సైదులుగౌడ్ రూ. లక్ష విరాళాన్ని ప్రకటించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాదగోని కవితారామలింగం, మాజీ సర్పంచ్‌లు కట్టగూరి యాదగిరి, బుడిగె వెంకటేశ్వర్లు, శ్రీను, ప్రశాంత్, నాగయ్య, వెంకటేశ్వర్లు, సైదులు, గోపి, రమేశ్, సత్యనారాయణ, రాములు, దామోదర్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరి రెడ్డి సేవలు మరువలేనివి

మునుగోడు : పేద ప్రజల సమస్యల పరిష్కారానికి, మునుగోడు మండల అభివృద్ధికి యాదగిరి రెడ్డి చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె రవి కుమార్ పేర్కొన్నారు. మునుగోడు మాజీ ఎంపీపీ, కొరటికల్ గ్రామానికి చెందిన మాదిరెడ్డి యాదగిరిరెడ్డి(101) బుధవారం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన మృతదేహాన్ని గురువారం వారు సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకుడు ఉజ్జిని రత్నాకర్ రావు, చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్రం వెంకట్‌రెడ్డి, ఎంపీపీ కర్నాటి స్వామి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురిగి నర్సింహగౌడ్, బీఆర్‌ఎస్ జిల్లా కార్యదర్శి ఐతగోని లాల్ బహదూర్‌గౌడ్, సర్పంచ్‌లు వల్లూరి పద్మలింగయ్య, ఎంపీటీసీ మందుల లక్ష్మమ్మబీరప్ప, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేయాలని వినతి

చండూరు : తమ నాలుగు సంవత్సరాల ప్రొబెషన్ కాలాన్ని సర్వీసుగా గుర్తించి రెగ్యులర్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వాన్ని కోరారు. తమకు మద్దతూ ప్రకటించాలని కోరుతూ గురువారం చండూరు ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని సర్పంచులకు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వినతిపత్రం అందించారు.

మైనార్టీల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి


మునుగోడు : దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి


తిప్పర్తిలో పండ్లు తినిపిస్తున్న గుత్తా అమిత్‌రెడ్డి

మునుగోడు : రాష్ట్రంలో మైనార్టీల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎనలేని కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రంజాన్ సందర్భంగా పేద ముస్లింలకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న దుస్తులను గురువారం మండల కేంద్రంలోని మజీద్‌లో ఎమ్మెల్యే పంపిణీ చేసి మాట్లాడారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్, తహసీల్దార్ కృష్ణారెడ్డి, ఎంపీడీఓ జానయ్య, సర్పంచ్ మిర్యాల వెంకన్న, బొడ్డు నాగరాజుగౌడ్, ఈద శరత్ బాబు, వంటిపాక వెంకన్న పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో ఇఫ్తార్ విందు

నల్లగొండ : బీజేపీ మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో గురువారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ వక్ఫ్‌బోర్డ్ సభ్యులు, పాషా, ఓరుగంటి రాములు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్, గోలి మధుసూదన్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, యూసుఫ్, గుర్రం వెంకటేశ్వర్లు, రవి, పోతెపాక లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రలోని పెద్ద మసీదులో గురువారం రాత్రి ముస్లింలకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ఇఫ్తార్ విందు ఇచ్చారు. స్థానిక కాంగ్రెస్ నేతలు సుంకరబోయిన నర్సింహయాదవ్, లింగాల వెంకన్న, యాసా కరుణాకర్‌రెడ్డి, వెంకటనర్సయ్య పాల్గొన్నారు.

తిప్పర్తిలో..

రామగిరి(నల్లగొండ): తిప్పర్తిలోని మజీద్‌లో గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఇచ్చారు. జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, ముత్తినేని శ్యాంసుందర్, ఏనుగు రవీందర్‌రెడ్డి, ఇమామ్ ముఫ్తీ, బాబర్, రబ్బానీ, రొట్టెల రమేష్, జాకటి మోష పాల్గొన్నారు.

రంజాన్ పండుగ ఏర్పాట్ల పరిశీలన

నల్లగొండ పట్టణంలోని మునుగోడు రోడ్డు వద్ద ఈద్గాలో రంజాన్ పండుగ ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ కె.వి.రమణాచారి గురువారం పరిశీలించారు. తాగునీరు, విద్యుత్ లైట్లు, పెయింటింగ్ తదితర పనులను త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట డీఈ అశోక్, నరసింహారెడ్డి, ఏసీపీ నాగిరెడ్డి, ఏఈ ప్రవీణ్, జేపీఓ ఖాదర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు.

కొనసాగుతున్న వీఓఏల సమ్మె

చిట్యాల : తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ చిట్యాలలో వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, పీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి, నకిరేకల్ నియోజకవర్గ మహాజన సోషలిస్ట్ పార్టీ ఇన్‌చార్జ్ మేడి శంకర్‌మాదిగ, ఎరసాని గోపాల్ మాదిగ సంఘీభావం తెలిపారు. సమ్మెలో వీఓఏల మండల అధ్యక్షురాలు ఎదుళ్ళ లక్ష్మీ, కార్యదర్శి గుడిసె సువర్ణ, వనజకుమారి, సత్యనారాయణ, పద్మ, సత్తమ్మ, విజయ, కళమ్మ పాల్గొన్నారు.

చండూరు : మండలంలోని వీఓఏలు చేస్తున్న నిరవధిక సమ్మె గురువారం నాలుగో రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయగౌడ్, వీఓఏల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు పి యాదగిరి, అహల్య, లలిత, అరుణ పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాలుగో రోజుకు చేరుకుంది. సమ్మెకు సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి పెంజర్ల సైదులు సంఘీభావం తెలిపారు. వీఓఏల సంఘం మండల అధ్యక్షురాలు బండ నాగమణి, కార్యదర్శి బి. నాగేష్, ఉపాధ్యక్షురాలు పి.సులోచన, వసంత, సంతోష, ఇంద్రకంటి సాయికుమార్ పాల్గొన్నారు.

మర్రిగూడ : మండల కేంద్రంలో వీఓఏలు చేస్తున్న నిరవధిక సమ్మె గురువారం నాలుగో రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రంగినేని చంద్రకళ, గంటా మంజుల, పద్మ, జ్యోతి, సుమలత, విజయ పాల్గొన్నారు.

కేతేపల్లి : ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వీఓఏలు చేస్తున్న నిరవధిక సమ్మె గురువారం నాలుగో రోజు కొనసాగింది. సమ్మెకు కేతేపల్లి పీఏసీఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, సీపీఎం మండల కార్యదర్శి సీహెచ్.లూర్థుమారయ్యలు సంఘీభావం తెలిపి సమ్మె శిబిరంలో కూర్చున్నారు. వీఓఏలకు పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. వీఓఏలు వీరభద్రయ్య, సుశీల, సంధ్య, మంజుల, నాగమ్మ, మంగ, సత్యనారాయణ, పద్మ, మరియరోజా, పార్వతి, వరలక్ష్మి పాల్గొన్నారు.


కేతేపల్లి : సంఘీభావం తెలుపుతున్న ఎంపీపీ శేఖర్, పీఏసీఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి

శాలిగౌరారంలో..

శాలిగౌరారం : వీఓఏలు మండల కేంద్రంలో చేపట్టిన నిరవధిక సమ్మె గురువారానికి నాలుగో రోజుకు చేరుకుంది. సమ్మెకు టీ పీసీసీ నాయకుడు అన్నెపర్తి జ్ఞానసుందర్ మద్దతు ప్రకటించారు.

నాంపల్లిలో..

నాంపల్లి : స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఓఏలు చేపట్టిన సమ్మెకు గురువారం బీఎస్పీ మండల అధ్యక్షుడు పల్లెటి వినోద్‌కుమార్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోని మహేష్, నాంపల్లి సైదులు, వంశీ, ప్రవీణ్‌యాదవ్, రమేష్, ఆనంద్, సాయి, సైదాబేగం తదితరులు ఉన్నారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్‌పై దాడికి నిరసన




ఎన్జీ కళాశాల ఎదుట నిరసన తెలుపుతున్న సిబ్బంది

రామగిరి(నల్లగొండ): ఎన్జీ కళాశాలకు చెందిన మ్యాథ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వంటిపాక యాదగిరిపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కళాశాల సిబ్బంది డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం విధుల్లో ఉన్న అధ్యాపకుడిపై గుర్తు తెలియని వ్యక్తులు మూకుమ్మడి దాడి చేశారన్నారు. అదే రోజు టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొని నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.

జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి

నల్లగండ టౌన్ : ఈ నెల 28న జిల్లా కేంద్రంలోని ఎస్‌బీఆర్ గార్డెన్స్‌లో నిర్వహించనున్న పూలే, అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు. గురువారం స్థానిక గడియారం సెంటర్‌లోని పూలే విగ్రహం వద్ద జయంతి ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, గంజి మురళీధర్, కొండా వెంకన్న , కత్తుల జగన్, కత్తుల షణ్ముఖ, చెరుకు పెద్దులు, మోహన్, బకరం శ్రీనివాస్, కె.పర్వతాలు, ఇందూరు సాగర్, భిక్షమయ్య, అయితగోని జనార్దన్‌గౌడ్, కట్టెల శివకుమార్, అద్దంకి రవీందర్, సైదులు పాల్గొన్నారు.


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

ధాన్యం కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి


చండూరు : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చండూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం పుల్లెంల, చండూరు, కస్తాల, గుండ్రపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మార్కెటింగ్, సహకార, వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేటట్లు చూడాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దారు అర్చనారెడ్డి, రైతు సేవా సహకార సంఘం చైర్మన్ కోడి సుష్మవెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్రం మాధవి వెంకట్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు కోడి వెంకన్న, చండూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు తోకల వెంకన్న, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, మున్సిపాలిటీ అధ్యక్షుడు భూతరాజు దశరథ సహకార సంఘం వైస్ చైర్మన్ శ్రీనివాసులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

24న నియోజకవర్గ స్థాయి సమావేశం

ఈ నెల 24వ తేదీన మునుగోడులో నియోజకవర్గ స్థాయి సమావేశం, అదేరోజు మంత్రి జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభించనున్నట్లు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం చండూరులో జరిగిన బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి వచ్చే ప్రతి కార్యకర్త పింక్ కలర్ చొక్కా వేసుకుని రావాలన్నారు. సమావేశంలో ఎంపీపీ పల్లె కళ్యాణి, కోడి వెంకన్న, గుర్రం వెంకట్‌రెడ్డి, తోకల వెంకన్న, భూతరాజు దశరథ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

మునుగోడు : నియోజకవర్గ కేంద్రమైన మునుగోడులో ఇంటర్, డిగ్రీ కళాశాలలు మంజూరు చేయించాలని కోరుతూ గురువారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి ఏఎస్ఓ నాయకులు వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్‌లో ఎమ్మెల్యేను కలిసి శాలువాతో సన్మానించి పేద విద్యార్థుల సమస్యలపై విన్నవించారు. వినతి పత్రం అందించిన వారిలో ఇండియన్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పందుల రవితేజ, గోపి, నరేష్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే చిరుమర్తి జన్మదిన వేడుకలు


నకిరేకల్ : ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీ బడుగుల


కట్టంగూర్ : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు కేక్ తినిపిస్తున్న జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి

నకిరేకల్ : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలను గురువారం నకిరేకల్‌లో ఘనంగా జరుపుకున్నారు. నకిరేకల్, కట్టంగూరు, కేతేపల్లి మండలాల నుంచి ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు క్యాంపు కార్యాలయానికి విచ్చేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి జగదీశ్‌రెడ్డి హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రక్తదానం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. శుభాకాంక్షలు తెలిపినవారిలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

చిట్యాల : పట్టణంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి కేక్ కట్ చేశారు. సుంకెనపల్లి సర్పంచ్ కక్కిరేణి బొందయ్య, గ్రామ అధ్యక్షుడు పంతంగి మదనాచారి ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు, గుడ్లు, మజ్జిగ అందజేశారు. ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, ఎంపీపీ కొలను సునిత, జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మేండె సైదులు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య పాల్గొన్నారు.

కట్టంగూర్‌లో..

కట్టంగూర్ : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలను కట్టంగూర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి కేక్ తినిపించారు. జెడ్పీటీసీ తరాల బలరాములుయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, వైస్‌ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఏడుకొండలు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పాలడుగు హరికృష్ణ, ఎడ్ల పురుషోత్తంరెడ్డి, బీరెల్లి రాజ్యలక్ష్మిప్రసాద్, మల్లెబోయిన శ్రీలతకృష్ణ, నల్లమాద వీరమ్మసైదులు, బెల్లి మహాలక్ష్మిసుధాకర్, తవిడబోయిన భవాని, గాజుల బుచ్చమ్మ, శ్రీపాద రామకృష్ణాచారి పాల్గొన్నారు.


చిట్యాల : కేక్ కట్ చేస్తున్న నాయకులు

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెర్వుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎంపీపీలు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కేతేపల్లిలో..

కేతేపల్లి : నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి జన్మదిన వేడుకలను గురువారం కేతేపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలతసురేష్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారం వెంకట్‌రెడ్డి, చిమట వెంకన్న, మండల మహిళా అధ్యక్షురాలు మాందాసు విజయరాణి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బడుగుల శ్రీనివాస్‌యాదవ్, కోట మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.